T/AP/2024/0929/688/1180





# INB TIMES

తెలుగు దినపత్రిక     Telugu Daily News Paper







ప్రచురణ: , తెలంగాణ   సంపుటి : 03   సంచిక : 60   ఎడిటర్ : జి.రాజేష్   సోమవారం 25 మే 2026   పేజీలు : 6   వెల రూ. 4.00

# శ్రమకు గుర్తింపు... శ్రామికులకు గౌరవం



- లేబర్ అడ్డాలతో నూతన అధ్యాయం
- కార్మికుల నైపుణ్యాలకు పదును పెట్టేలా స్కిల్ ట్రైనింగ్
- వివాహం నుంచి ప్రసూతి వరకు... కార్మిక కుటుంబాలకు ఆర్థిక రక్ష
- సేఫ్టీ ఫస్ట్ నినాదంతో పారిశ్రామిక భద్రతలో నూతన ప్రమాణాలు
- భవన నిర్మాణ కార్మికులకు కూటమి భరోసా
ఈఎస్ఐ ఆస్పత్రులలో సరికొత్త డిజిటల్ విప్లవం
- రెక్కల కష్టానికి రక్షణగా నిలిచిన ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలన
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


**ఐఎన్‌బిటైమ్స్** అమరావతి, మే 25:
రాష్ట్ర నిర్మాణంలో అహర్నిశలు శ్రమిస్తూ, సమాజానికి వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లల్లో విప్లవాత్మక అడుగులు వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక విధాన లోపాలు, నిధుల దారి మళ్లింపుతో కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను పునరుద్ధరిస్తూ కొత్త ఆశలు చిగురింపజేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో, అటు పారిశ్రామిక అభివృద్ధిని, ఇటు కార్మికుల ప్రాణ భద్రతను సమానంగా ముందుకు తీసుకెళ్తూ కార్మిక శాఖలో సరికొత్త ప్రగతి ఆవిష్కృతమైంది. కార్మికుని సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణే ధ్యేయంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. వివిధ రంగాల్లోని కార్మికులకు స్కిల్ అప్ గ్రేడ్ అయ్యేలా వారికి ట్రైనింగ్ ఇప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంపై ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. ఇదే సమయంలో వారి గౌరవాన్ని మరింత పెంచేలా లేబర్ అడ్డాలను నిర్మించడం.. వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించడం.. అలాగే వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆస్పత్రుల నిర్మాణం వంటివి చేపట్టడం వంటి చర్యలు తీసుకుని కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఈ రెండేళ్ల పాలనలో జరిగిన పరిణామాల బట్టి కచ్చితంగా చెప్పొచ్చు.

**లేబర్ అడ్డాలతో కార్మికులకు సరికొత్త వైభవం**

రోజువారీ ఉపాధి కోసం ఉదయాన్నే రోడ్ల పక్కన, కూడళ్లలో ఎండనక, వాననక నిలబడి ఎదురుచూసే దినసరి కూలీల కష్టాలకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన

మిగతా 2లో

# 'లేపాక్షి'కి సాంకేతిక హంగులు




- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- తరంగా ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన
- రాష్ట్ర స్థాయి నుంచే లేపాక్షి షో రూమ్ ల పర్యవేక్షణ
- ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు
లి స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్స్
- ఇంటికే హస్త కళారూపాలు అందించేలా కళాక్షి వాట్సాప్ లింక్ రూపకల్పన
- ఏఐ టూల్ తో లింక్ లో హస్త కళల సమాచారం
- వాట్సాప్ లోనే హస్త కళలకు ఆర్డర్లు... డోర్ డెలివరీ
- హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం : మంత్రి సవిత

# మోదీ ప్రభుత్వం ఏడాదిలోపు పతనం!

- విధాన వైఫల్యం వల్లే ఆర్థిక సంక్షోభం
- నీట్ పరీక్ష లీకేజీపై విద్యామంత్రి రాజీనామా చేసేవరకు విశ్రమించం
- మైనారిటీల ముసుగులో కాదు.. ముస్లిం సమస్యలపై నేరుగా పోరాడండి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూన్ 6న మైనారిటీ, ఎస్సీల ఉమ్మడి సదస్సు
- భవిష్యత్‌లో హిందూ-ముస్లిం రాజకీయాలు ఉండవు
- అసమానతలే జాతీయ సమస్యగా మారతాయ్:
- కాంగ్రెస్ నేత రాహుల్
బీజేపీ ఆగ్రహం.. విదేశీ శక్తులతో కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజం



న్యూఢిల్లీ, మే 24**ఐఎన్‌బిటైమ్స్** : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇంకో ఏడాది కంటే మనుగడ సాగించజాలదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభానికి దాని విధాన వైఫల్యమే కారణమన్నారు. నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు కాంగ్రెస్ విశ్రమించదని స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ మైనారిటీ విభాగం సలహామండలి సమావేశంలో రాహుల్ మాట్లాడారు. 'మోదీ ప్రభుత్వం ఏడాదిలో కుప్పకూలుతుంది. దీనికి పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం ఒక కారణం కానుంది. నీట్ పరీక్ష లీకేజీని

మిగతా 2లో




# ఎబోలా వైరస్ విజృంభణ

**ఐఎన్‌బిటైమ్స్**:అమరావతి :మే 25
ఆఫ్రికా ఖండంలో ఎబోలా వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఇప్పటికే అనేక మంది ఈ వైరస్ బారినపడటంతో పాటు పలువురు మృత్యువాత కూడా పడ్డారు. దీంతో కేంద్రం అప్రమత్తమై, దేశ పౌరులకు ఓ హెచ్చరిక చేసింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ప్రస్తుతం నివసిస్తున్న లేదా ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకున్న భారతీయులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఉగాండాలల 'బుండిబుగ్యో' రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు నిర్ధారణ అయింది.

# రాష్ట్ర ఎపీఎస్ఎఫ్టీవీటీడీసీ చైర్మన్ గా పి. భరత్ భూషణ్ ప్రమాణ స్వీకారం

- మూడు పోర్టుల పనులు ఏడాది చివరికి పూర్తి
- అధికారులతో సమీక్షలో మంత్రి జనార్ధన్ రెడి



**ఐఎన్‌బిటైమ్స్**:అమరావతి :మే 25
స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఙ్రాూఖీుఱణజ) చైర్మన్ గా పి. భరత్ భూషణ్, వైస్ చైర్మన్ గా సీహెచ్ మెహర్ రమేష్ లు ఆ సంస్థ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పి. భరత్ భూషణ్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో సినిమా, కళలు, నాటకరంగ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పి. భరత్ భూషణ్ మాట్లాడుతూ... తనకు ఈ పదవి ద్వారా సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. 1984లో నందమూరి తారకరామారావు డి.వి.యస్. రాజు అధ్యక్షతన ఇలాంటి పూర్తిస్థాయి కమిటీని వేశారని, మళ్లీ ఇన్నేళ్ల తర్వాత కూటమి ప్రభుత్వం సినిమా రంగానికి సంబంధించి

మిగతా 2లో

# నారా లోకేష్ విజన్ తో, దేశానికే ఆదర్శంగా నిడమర్రు మోడల్ స్కూల్.....!!!

**● మంత్రి,మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గం,నిడమర్రులో అంతర్జాతీయ ప్రమాణాలతో తొలి మోడల్ స్కూల్**

**● నిడమర్రులో అంతర్జాతీయ ప్రమాణాలతో తొలి మోడల్ స్కూల్ కు నారా లోకేష్ ఆదేశాలమేరకు ఆంకురార్పణ జరిగి పనులు పూర్తి అయ్యాయి**

**● 5.2 ఎకరాల విస్తీర్ణం లో సుమారు 16కోట్ల రూపాయలతో నిడమర్రు జెడ్పి హైస్కూల్ ప్రాంగణం లో అభివృద్ధి పనులను ఆధునికత జోడించి,ఆధునాతన సౌకర్యాలతో భవనాలు పూర్తి చేశారు**

పీపుల్ వాయిస్ అమరావతి మే 25:
సౌకర్యాలు ఇలా.. తరగతి గదుల్లో గ్రీన్బోర్డు, చార్ట్ బోర్డులు, డిజిటల్ పాఠాలు వినేలా ఐఎఫ్ఎ ప్యానల్,మోడరన్ టేబుల్స్, ఛైర్స్ ఫుట్బాల్ కోర్టు, దాని చుట్టూ 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఫ్లడ్ లైట్లు, హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాలకు మల్టీస్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం సుమారు 400 మంది విద్యార్థులు వీక్షించే విధంగా యాంపీ థియేటర్ తోపాటు సైన్స్ మ్యూజియం ' చుట్టూ పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా 500 మందికి సరిపడే డైనింగ్ హాల్, తాగునీటి ఆర్వో ప్లాంట్, స్కూల్ పరిసర ప్రాంతాల చుట్టూ 40 సీసీ కెమెరాలు ఇంటర్నేషనల్ ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్లు, ఆటల్ టింకరింగ్ ల్యాబ్, గ్రంథాలయం. పూలు, పండ్లు, కూరగాయల మొక్కలతో కిచెన్ గార్డెన్,ప్రత్యేక పార్కింగ్ స్థలం,చిన్నారులకు ఏడు రకాల ఆట పరికరాలతో చిల్డ్రన్స్ పార్కు అధ్యాపకులకు లిఫ్ట్ సౌకర్యం.పాఠశాల ప్రాంగణం - ఈ పాఠశాల మొత్తం 5.02 ఎకరాల స్థలంలో ఉంటుంది. రూ.16 కోట్ల నిధు లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఏ-బ్లాక్లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థుల కోసం 28 గదులు నిర్మించారు.ద

ప్రిన్సిపల్ రూం,స్టాఫ్ రూమ్ వంటివి ఏర్పాటు చేశారు. బీ బ్లాక్లో 9 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తారు. ఇందుకోసం 12 గదులు ఉన్నాయి. ఈ బ్లాక్ లో మరుగుదొడ్ల సౌకర్యం కూడా కల్పించారు.
౨ ఒకటి, రెండో తరగతి చిన్నారులను ఆకట్టుకునేలా, చదువుపై ఆసక్తి పెరిగేలా గోడలపై బొమ్మలు వేయించారు.సాంకేతికత ఆధారిత బోధనతో ఈ పాఠశాల విద్యారంగంలో కొత్త దిశను చూపుతోంది.




# ఎబోలా వైరస్ విజృంభణ




ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్), ఈ పరిస్థితిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది. మే 22న సమావేశమైన డబ్ల్యూహెచ్ అత్యవసర కమిటీ, వ్యాధి సోకిన ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులను ఎంట్రీ పాయింట్ల వద్ద నిశితంగా పరిశీలించాలని, వివరించలేని జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి, నివేదించాలని సిఫార్సు చేసింది. అదేవిధంగా ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (ఆఫ్రికా సీడీసీ) కూడా దీనిని ఖండాంతర భద్రతకు సంబంధించిన ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది.ఎబోలా అనేది బుండిబుగ్యో వైరస్ జాతి వల్ల కలిగే ఒక రకమైన వైరల్ హెమరేజిక్ ఫీవర్. ఇది అధిక మరణాల రేటుతో కూడిన తీవ్రమైన వ్యాధి. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ నిర్దిష్ట వైరస్ జాతిని నివారించడానికి లేదా చికిత్స చేయడానికి ఇప్పటివరకు ఎలాంటి వ్యాక్సిన్లు గానీ, నిర్దిష్ట మందులు గానీ ఆమోదం పొందలేదు.
కాంగో, ఉగాండా దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న దక్షిణ సూడాన్ వంటి దేశాలకు ఈ వ్యాధి వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం ఈ మూడు దేశాలకు ప్రయాణాలపై ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఇప్పటికే అక్కడ ఉన్నవారు స్థానిక ఆరోగ్య అధికారుల మార్గదర్శకాలను కఠినంగా పాటించాలని, వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అయితే, భారత్లో ఇప్పటివరకు ఈ రకం ఎబోలా వైరస్ కేసు ఏదీ నమోదు కాలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయినప్పటికీ అంతర్జాతీయ ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది

# హాసిమ్ బేగ్ కు "నారా చంద్రబాబు" ,"నారా లోకేష్" తగిన ప్రాధాన్యత కల్పించాలి





పీపుల్ వాయిస్ అమరావతి :మే 25
టీడీపీ ఆవిర్భావం నుండి పసుపుజెండాను భుజాలపై వేసుకొని మోస్తున్న కుటుంబం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హాసిమ్ బేగ్ ది .కృష్ణాజిల్లా మచిలీపట్నం ఇంగ్లిష్ పాలెం వాస్తవ్యులు తండ్రి కలీమ్ బేగ్ ఉమ్మడి కృష్ణాజిల్లా రాజకీయ చాణక్యుడు పేర్ని కృష్ణమూర్తికి రాజకీయంగా వ్యతిరేకిస్తూ ఆయనకు ఎదురు నిలబడి ఇండిపెండెట్ అభ్యర్థిగా కౌన్సిలర్ గా 1982 లోనే గెలుపొంది కృష్ణాజిల్లాలో చరిత్ర సృష్టించారు ,1983లో టీడీపీ ఆవిర్భవం లోనే సైనికుడిగా పసుపుజెండా భుజాలమీద ఎత్తుకున్నాడు ఎన్నో పోరాటాలు చేసారు కాంగ్రెస్ కు ఎదురునిలబడ్డారు,ఎన్నో కేసులు పెట్టించుకున్నారు అజెండా కిందనే తుదిశ్వాస విడిచారు . రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ హాసిమ్ బేగ్ అక్కడితో ఆగిపోలేదు విద్యార్థి దశ లోఉన్న యువకుడు పసుపుజెండా నెలకు ఓరగా కుండా తండ్రి కలీమ్ బేగ్ భుజలమీద వున్నా పసుపుజెండాను హాసిమ్ బేగ్ భుజాలమీద పెట్టుకున్నాడు ....ఎన్నో పోరాటాలు చేసాడు ,లాఠీల దెబ్బలు తిన్నాడు ,ఉద్యోగ అవకాశ భాద్యతలు కోల్పోయాడు ,ప్రజాసేవే పరమావిధిగా భావించి లా సెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ వ్రాసారు .పార్టీకోసం తనసర్వం అర్పించాడు ఆయనకు టీడీపీలో తగిన న్యాయం సముచితస్థానం దక్కలేదని రాష్ట్రంలోవున్న ముస్లిం మైనార్టీలు ఆవేదన వెలిబుచ్చుతున్నారు .టీడీపీ జెండా మోయనివారికి అందలం ఎక్కిస్తున్నారు ,నిస్వార్ధంగా నిజమైన సేవ పార్టీకి అందిస్తున్నా హాసిమ్ బేగ్ కు టీడీపీ అధిష్ఠానం ఎందుకు గుర్తించటంలేదు అనేవిమర్శలు వెలువెత్తుతున్నాయి .కోస్తా ఆంధ్రలో తనకంటూ ప్రతేక స్థానాన్ని నారా చంద్రబాబు నాయుడు అశీసులతో పొందారు ,పార్టీకోసం అహర్నిశలు కష్టపడ్డారు .ఆయనకు రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇచ్చి చేతులు దులుపుకున్నారు అనే విమర్శలు లేకపోలేదు .నిన్నగాక మొన్న వచ్చినవారికి ,ప్రజాబలం లేనివారికి నారాచంద్రబాబు ,నారా లోకేష్ ప్రాధాన్యత కల్పిస్తూ వారికీ రాష్ట్ర ఛైర్మెన్ పదవులు ,రాష్ట్ర టీడీపీ లో ప్రాధాన్యత గల పదవులను కట్టబెడుతున్నారని విమర్శలు లేకపోలేదు .పార్టిసిద్ధాంతాలకు లోబడి పనిచేస్తున్నవారికి నిజమైన గుర్తింపు దొరకటంలేదని టీడీపీలోవున్న ముస్లిం మైనార్టీలు విమర్శిస్తున్నారు .హాసిమ్ బేగ్ లాంటి యువనేతలు నారా లోకేష్ గుర్తించి ప్రోత్సహించాలిసిన అవసరం ఎంతైనావుంది....హాసిమ్ బేగ్ కు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి తోపాటు టీడీపీ పార్టీలో సముచితస్థానం కల్పించాలని కోస్తాఆంధ్ర మైనార్టీవర్గాలు జతీయ టీడీపీ నాయకత్వానికి టీడీపీ వర్కింగ్ అధ్యక్షులు నారా లోకేష్ లను కోరుకుంటున్నారు.

# రాష్ట్ర ఎపీఎస్ఎఫ్టీవీటీడీసీ చైర్మన్ గా పి. భరత్ భూషణ్ ప్రమాణ స్వీకారం

కొత్త కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, సినీ రంగంపై ఉన్న ప్రేమతో, ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో తనకు పూర్తి సహకారం అందించారని, అందుకు వారికి జీవితకాలం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్ ల సహకారంతో ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర రంగ అభివృద్ధికి, సినీ పరిశ్రమ విస్తరణకు తన వంతు బాధ్యతగా పూర్తి కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిక్కాల మెహర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సినిమా పరిశ్రమ పురోగతి సాధిస్తుందన్నారు. ఒకప్పుడు తమిళనాడు, ఆ తర్వాత హైదరాబాద్కు తరలివెళ్లిన చిత్ర పరిశ్రమను, మళ్లీ ఆంధ్రప్రదేశ్లో ఒక మంచి "ఫిలిం ఫ్రెండ్లీ" వాతావరణం కల్పించేందుకు ఈ బోర్డుని ఎంపిక చేశారని తెలిపారు. రాష్ట్రంలో సినిమా మౌలిక వసతుల అభివృద్ధి చేయడంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని చెప్పారు. గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతోనే తాను ఈ బోర్డులోకి వచ్చానన్నారు.

రాష్ట్ర సినిమాటోగ్రఫీ మరియు సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో కళలు, సినిమా, నాటకం మరియు టీవీ రంగాలకు ఎలాంటి ప్రోత్సాహం లభించలేదని, ఈ రంగాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంలో రాష్ట్రంలో కళల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

గతంలో నిలిచిపోయిన నంది అవార్డుల ప్రకటన, నంది నాటకోత్సవాలను మళ్లీ ప్రారంభించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ బలోపేతం చేసే విధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ పి. భరత్ భూషణ్, వైస్ చైర్మన్ చిక్కాల మెహర్ రమేష్, బోర్డు డైరెక్టర్ల ఆధ్వర్యంలో తెలుగు సినీ, నాటక, టీవీ రంగాల అభివృద్ధికి సరికొత్త కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. అరకు వ్యాలీ, మారేడుమిల్లి, తిరుపతి, అమరావతి వంటి అద్భుతమైన లొకేషన్లు ఏపీలో ఉన్నాయని, కేవలం తెలుగు చిత్రాలే కాకుండా తమిళ్, బెంగాలీ చిత్రాలు కూడా ఇక్కడ షూటింగ్స్ జరుపుకుంటున్నాయని చెప్పారు. రాష్ట్రంలో షూటింగ్ లొకేషన్లకు కొదవలేదని, అయితే సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్ థియేటర్లు వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడానికి నిర్మాతలు, సినీ పెద్దలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు సినిమా పరిశ్రమకు కీలక కేంద్రంగా ఉన్న విజయవాడకు, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చలన చిత్ర రంగంలో మళ్లీ పూర్వవైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్గా నియమితులైన పి. భరత్ భూషణ్, వైఎస్ చైర్మన్ గా చిక్కాల మెహర్ రమేష్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్. విశ్వనాథన్, కమిటీ డైరెక్టర్లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1975లో ప్రారంభమైన ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర విభజన అనంతరం 2017లో నవ్యాంధ్రలో అంబికా కృష్ణ చైర్మన్షిప్లో తిరిగి ఏర్పాటైన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో ...

# జగన్.. గత చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది... బీటెక్ రవి వార్నింగ్



వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి టీడీపీ నేత బీటెక్ రవి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జగన్.. గత చరిత్ర తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది అంటూ హితవు పలికారు. మాకు తెలిసిన జగన్ వేరు.. ప్రజలకు తెలిసిన జగన్ వేరు అంటూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ పుట్టుపూర్వోత్తరాలను ఏకరవు పెట్టారు. ఆయన ఆదివారం మంగళగిరిన పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకురలతో మాట్లాడుతూ, వైఎస్.రాజారెడ్డి సతీమణి జయమ్మ 1968లో పులివెందుల పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్గా పోటీ చేసి కృష్ణమూర్తి చేతిలో ఓడి పోయారని, ఓటమి చరిత్ర వైఎస్ కుటుంబంలో ఆనాడే మొదలైందన్నారు. '1962లోనే పులివెందుల పీఎస్లో రాజారెడ్డి పేరుతో రౌడీ షీట్ ఉంది. నమ్మి పెట్టుబడి పెట్టిన వెంకటనరసయ్యను దారుణంగా హత్య చేసిన చరిత్ర వారిది. పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసుకోవాలని సహకరించిన వ్యక్తినే చంపేస్తారా? మంగంపేట బైరైటీస్ సొంతం చేసుకున... వచ్చిన ఆదాయంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. త్రివేణి స్టీల్స్ పెట్టి ఎదుగుతున్న వ్యక్తిని కూడా హత్య చేయించిన చరిత్ర వీళ్లది.
లింగాల మండలంలో రాజారెడ్డి కుటుంబం భయానక వాతావరణం సృష్టించింది. సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డిని దారుణంగా హత్య చేశారు. వాళ్లు చెప్పినట్టు వినకుండా స్వతంత్రంగా పోటీ చేశారని రఘురామిరెడ్డిని చంపేశారు. విధిలేని పరిస్థితుల్లోనే రాజారెడ్డి హత్య జరిగింది. వాళ్ల జోలికి వస్తే ఎవరినైనా దారుణంగా చంపేస్తారు.
మద్దెలచెరువు సూరితో మీకు స్నేహ సంబంధాలు లేవా? జైలులో ఉండి ప్లాన్ చేసి పరిటాల రవిని హత్య చేయిస్తారా?మొదట బళ్లారిలో ఆర్కేని చంపేశారు. రవి అనుచరుడు అనంతపురంలో తగరకుంట ప్రభాకర్రెడ్డిని హత్య చేశారు. ఆర్కే, ప్రభాకర్ రెడ్డిని చంపాక పరిటాల రవిని చంపేశారు. టీడీపీని విడిచిపెట్టి రాలేదని రవిని పొట్టనపెట్టుకున్నారు. పులివెందులలో విలేకరి నారాయణను దారుణంగా హత్య చేశారు. ప్రజాదరణ కలిగిన నాయకులను బతకనిచ్చేవారు కాదు. అధికారాన్ని దుర్వినియోగం ఎలా చేయాలో.. మీఘనత ఏంటో అందరికీ తెలుసు. ఇష్టమొచ్చినట్టు హత్యలు చేయించి పబ్బం గడుపుకొన్న పరిస్థితులు వాళ్లవి. ఇవాళేదో నీతులు చెబుతుంటే నవ్వొస్తోంది. జగన్.. గత చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. మాకు తెలిసిన జగన్ వేరు.. ప్రజలకు తెలిసిన జగన్ వేరు" అని బీటెక్ రవి అన్నారు.

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Pape



# మంగళగిరి YSRCP ఇంచార్జ్ దొంతిరెడ్డి



ఈరోజు తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.– 'గొడ్డలి పార్టీ' విమర్శ: "గొడ్డలి పార్టీ అనేది చంద్రబాబు, లోకేష్ క్రియేషన్. మా పార్టీకి మైలేజ్ పెరుగుతుందని, జగన్‌ను 'మావిగన్' అన్నారని ప్రజల్లోకి వెళ్తుందని మళ్లీ గొడ్డలి పార్టీ అంటున్నారు" అని మండిపడ్డారు.

– వెన్నుపోటు ఆరోపణ: "ఎన్టీఆర్ మీద వెన్నుపోటు పొడిచింది చంద్రబాబే. వైస్రాయ్ హోటల్ ముందు చెప్పులు, రాళ్లతో దాడి చేయించారు. టీడీపీని, ఎన్టీఆర్ అకౌంట్‌ను తస్కరించారు" అని ఆరోపించారు.

– హత్యల ప్రస్తావన: "చంద్రబాబు హయాంలో వంగవీటి రంగా, పింగళి దశరథరామ్ హత్యలు జరిగాయి. ఆ రోజుల్లో ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు చనిపోయారో అందరికీ తెలుసు" అన్నారు.

– లోకేష్‌పై వ్యాఖ్యలు: "బచ్చా మీ అబ్బాయి లోకేష్‌కు అంత వయసు రాలేదు. తెలిసి తెలియక టూ మచ్‌గా మాట్లాడుతున్నాడు. అది భావ్యం కాదు" అని హెచ్చరించారు.

– 'బాబు గన్' ఎద్దేవా: "మావిగన్ అంటే కంగారు పడుతున్నారు కదా? మీరు 'బాబు గన్' పెట్టుకోండి. దీ అంటే బందరు, బెజవాడ, + అంటే గుంటూరు. కానీ రాష్ట్రానికి మేలు చేయండి" అని అన్నారు.

– రాజధాని ఖర్చులపై ప్రశ్నలు: "వేల కోట్లు రాజధాని గుంటలో పోస్తున్నారు. 5000–6000 స్క్వేర్ ఫీట్ రేటును 20,000 చేశారు. హైవేకు 22–23 కోట్లు అయితే మీరు 54–55 కోట్లు పెడుతున్నారు. కిక్‌బ్యాక్స్ అందరికీ తెలుసు" అని విమర్శించారు.

– దస్తగిరి కేసు: "గొడ్డలి ఇప్పటికీ ఎవిడెన్స్‌గా తీసుకురాలేదని పోలీసులు అంటున్నారు. ముద్దాయి దస్తగిరి ఎక్కడ తిరుగుతున్నాడు? అతని లాయర్ లూథ్రా చంద్రబాబుకు పర్సనల్‌గా వాదించిన లాయర్. ఒక సెషన్‌కు 13–15 లక్షలు ఎక్కడి నుంచి ఇస్తున్నారు?" అని నిలదీశారు.

– ప్రభుత్వానికి డిమాండ్: "రెడ్ బుక్ రాజ్యాంగం శాశ్వతం కాదు. బురద చల్లడం, కేసులు పెట్టడం మాని వాగ్దానాలు పూర్తి చేయండి. ఇన్ని వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో వైట్ పేపర్ విడుదల చేయండి" అని డిమాండ్ చేశారు.

పదవులు శాశ్వతం కావు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి రాష్ట్ర అభివృద్ధికి పని చేయండి అన్నారు.

రిపోర్టర్:అభిరామ్ కృష్ణారెడ్డి(సాక్షిటీవీ)

# బక్రీద్ సందర్భంగా జంతు పరిరక్షణ చట్టాల అమలు కోసం నోడల్ అధికారిని నియమించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్....!!!

**ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా జాయింట్ యాక్షన్ బృందాలతో తనిఖీలు.**

రాష్ట్రంలో బక్రీద్ సందర్భంగా జంతువుల అక్రమ రవాణా మరియు వధ మొదలగు నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో జంతు పరిరక్షణ చట్టాలను అమలుపరిచే దిశగా ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ తరుపున ఒక ఎ.డి.సి.పి.స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. నగరంలో ఎక్కడైనా జంతువులపై జరుగుతున్న నేరాలు, హింసపై ఈ క్రింది తెలిపిన నోడల్ అధికారి గారికి సమాచారం ఇవ్వగలరు. అధికారి పేరు:శ్రీ జి.రామ కృష్ణ , అడిషనల్ డిప్యూటి కమీషనర్ అఫ్ పోలీస్ ఫోన్ నెంబర్: 9490493192.దీనివలన నగరంలో జంతువులపై జరుగు హింసను అరికట్టవచ్చు, జంతువులను హింసించిన వారిపై ాాఅన్ష్రతీ్షు Pradesh Cow Slaughter Prohibition and Animal Preservation Act-1977, the Transport of Animals Rules-1978, Transport of Animals (Amendment) Rules-2001, and Slaughter House Rules-2001 eT]jáTT Prevention Of Cruelty To Animals ాాష్–1960 ాాష్ం క్రింద చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బక్రీద్ నేపధ్యంలో జంతువుల అక్రమ రవాణా మరియు వధ మొదలగు నేరాలను నివారించడానికి ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా ముఖ్యమైన



కూడళ్ళలో జాయింట్ యాక్షన్ బృందాల ద్వారా పలు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యంజగ్గయ్యపేటలో డ్రగ్స్ పై దండయాత్ర

**ఘనంగా భారీ అవగాహన సదస్సు డీసీపీ లక్ష్మీనారాయణ**

ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట మే 24: యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా జగ్గయ్యపేట పట్టణంలో భారీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీఐ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం కోదాడ రోడ్డులోని సత్య ఫంక్షన్ హాల్ వేదికగా "డ్రగ్స్ రహిత జగ్గయ్యపేట పట్టణం" అనే సంకల్పంతో "డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ డీసీపీ బీ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజ స్థాపన కోసం రూరల్ జోన్ పరిధిలోని ప్రతి గ్రామాన్ని జల్లెడ పడుతున్నామని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ నిరంతర నిఘా, ముమ్మర తనిఖీల ఫలితంగా రూరల్ జోన్ పరిధిలో ఇప్పటివరకు 70 గ్రామాలను గంజాయి రహిత గ్రామాలుగా ప్రకటించినట్లు వెల్లడించారు. ఇందులో నందిగామ సబ్ డివిజన్ పరిధిలో 57, మైలవరం సబ్ డివిజన్ పరిధిలో 13 గ్రామాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాల నివారణకు కేవలం పోలీసుల చర్యలే సరిపోవని, ప్రజల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణంలో పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని కొనియాడారు. డ్రగ్స్, ఆల్కహాల్ సేవించడం వల్లే మందు వల్లే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తమ కెరీర్‌పై దృష్టి పెట్టాలని, సమాజంలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం పూర్తిగా పాడైపోవడమే కాకుండా కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతుంటే వాళ్ళ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించాలని ఎమ్మెల్యే సూచించారు. జరిమానా విధించడం కన్నా కౌన్సెలింగ్ తోనే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ వక్తలు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత, విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవడమే కాకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయమని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ తీసుకొని దొరికితే కోర్టులో పడే కఠిన శిక్షల గురించి వివరించారు.

జగ్గయ్యపేట మున్సిపాలిటీ తరపున మేమంతా ఇక్కడి జగ్గయ్యపేట పోలీసులు చాలా బ్యూటిఫుల్‌గా పని చేస్తున్నారు అని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గయ్యపేట పట్టణం అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటం వల్ల ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ప్రస్తుతమున్న సిబ్బంది సరిపోవడం లేదని, జగ్గయ్యపేటకు అదనపు పోలీస్ సిబ్బందిని కేటాయించాలని ఆయన వేదికపై ఉన్న ఉన్నతాధికారులను కోరారు. అవగాహన సదుస్సుకు



ప్రజలు, యువకులు భారీగా తరలివచ్చారు. జీవితంలో మత్తు పదర్థాలు వాడనని అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో నంది గామ ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మునిసిపల్ కమిషనర్ కృష్ణమోహన్, కౌన్సిలర్లు, బేజీపీ నాయకులు నోముల రఘు, ప్రముఖ న్యాయ వాదులు సామినేని వెంకటేశ్వరరావు, జూనెబోయిన శ్రీనివా సరావు, ప్రభుత్వాస్పత్రి వైద్యులు డాక్టర్ హరీష్, జగ్గయ్యపేట, చిల్లకల్లు ఎస్సైలు రాజు, శంకర్, సూర్య శ్రీనివాస్, మణికంఠతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎంకే కష్టకాలంలో ఆదుకున్నాం.. ఉదయనిధికి కాంగ్రెస్ కౌంటర్

తమిళనాడు, తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.శివకాశీ: తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా కాంగ్రెస్ అండగా నిలిచింది.

వాళ్లు మైనారిటీలో ఉన్నప్పుడు మేము బయటే వేచిచూసాం. ఉదయనిధి వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదు' అని మాణిక్యం ఠాగూర్ అన్నారు. సెక్యులర్ అలయెన్స్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రాజకీయ పొత్తు కోసం బీజేపీ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అన్నారు. బీజేపీతో ఎలాంటి అవగాహనను కాంగ్రెస్ సహించే ప్రసక్తే లేదన్నారు.

# పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి






ఐ ఎన్ బి టైమ్స్, బెల్లంకొండ.పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ,పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు.

89వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని బెల్లంకొండ మండలం కొత్తపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాభివృ,సంక్షేమం కోసం 3.38 కోట్ల రూపాయలను ఖర్చు చేశామని రానున్న రోజుల్లో గ్రామంలో డ్రైనేజీలు,సి రోడ్లనిర్మాణం విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లి లో బడి పిలుస్తుంది




ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల మే 24:బడి పిలుస్తుంది అనే కార్యక్ర మం కంచికచర్ల మండలం నందు ఈరోజు విజయవం తంగా నిర్వహిం చటం జరిగింది. కార్యక్ర మంలో ప్రతి గ్రామం బడిలో పిల్లవాడి కోసం విజయవంతం చేద్దాం అనే ప్రతిజ తో ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.గండేపల్లి గ్రామంలో బడి పిలుస్తుంది ప్రచార రథాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఈజూా గురునాథం గండేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చావా . రామకృష్ణ విద్య కమిటీ చైర్మన్ బొక్కా కాటయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఎస్ఎంసి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దృశ్యం 3' బాక్సాఫీస్ సునామీ..

## కేవలం 58 గంటల్లో రూ.100 కోట్ల మైలురాయి!




। ఇండియన్ సినిమా చరిత్రలో అత్యంత విజయవంతమైన సస్పెన్స్-క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీల్లో 'దృశ్యం'కు ప్రత్యేక స్థానం ఉంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, దర్శకుడు జీతూ జోసెఫ్ కలయికలో వచ్చిన తొలి రెండు భాగాలు దేశవ్యాప్తంగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ నుంచి వచ్చిన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద మరోసారి సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో దూసుకుపోతూ కొత్త రికార్డులకు నాంది పలుకుతోంది.

'దృశ్యం 3' చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన కేవలం 58 గంటల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు హీరో మోహన్‌లాల్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసిన ఆయన, "గత 13 సంవత్సరాలుగా ఈ ప్రయాణంలో మాతో పాటు ఉన్న ప్రతి ప్రేక్షకుడికి ధన్యవాదాలు. మీరు చూపించిన ప్రేమ, నమ్మకం, మద్దతు మమ్మల్ని మరింత ఎమోషన్‌కి గురి చేస్తున్నాయి" అంటూ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమా మొదటి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.117.17 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది. మాలీవుడ్ చరిత్రలోనే అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఇది ఒకటిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద మాత్రమే కాదు.. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్‌లో కూడా 'దృశ్యం 3' దూకుడు కొనసాగుతోంది. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మూడో రోజు ఏకంగా 3.62 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు మేకర్స్ వెల్లడించారు. వీకెండ్ కావడంతో ఆదివారం కలెక్షన్లు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొదటి రెండు భాగాలతో పోలిస్తే 'దృశ్యం 3'పై ప్రారంభంలో మిశ్రమ స్పందనలు వచ్చాయి.

# కేన్స్ లుక్‌పై ట్రోల్స్‌కు కౌంటర్..

### ఐశ్వర్యకు అండగా నిలిచిన కంగనా రనౌత్



కేన్స్ లుక్‌పై ట్రోల్స్‌కు కౌంటర్.. ఐశ్వర్యకు అండగా నిలిచిన కంగనా రనౌత్

ఖుఅస్త్రుఖు ఘఖుబ్ । బాలీవుడ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి తన ముక్కుసూటి వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. సోషల్ మీడియాలో తరచూ వివాదాస్పద అంశాలపై స్పందించే కంగనా.. ఈసారి నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌కు మద్దతుగా నిలిచి ట్రోల్స్‌పై తీవ్రంగా స్పందించారు. ఇటీవల కేన్స్ 2026 ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య చేసిన స్టైలిష్ ఎంట్రీ సోషల్ మీడియాలో భారీ చర్చకు దారితీసింది. అయితే ఆమె ఫ్యాషన్ ఎంపికల కంటే, శరీరాకృతిపై కొందరు చేసిన విమర్శలు వివాదాస్పదంగా మారాయి. కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఐశ్వర్య రాయ్ ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ రూపొందించిన ప్రత్యేక రాయల్ బ్లూ గౌన్‌లో కనిపించారు. తన స్టైలిష్ లుక్‌తో ఆమె అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, కొందరు నెటిజన్లు ఆమె ఫిజిక్‌పై అనవసర వ్యాఖ్యలు చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా, గతంతో పోలిస్తే ఆమె లుక్ మారిందంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగింది.

ఈ ట్రోలింగ్‌పై స్పందించిన కంగనా రనౌత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా గట్టి సందేశాన్ని ఇచ్చారు. "ఫ్యాషన్, స్టైల్ అనేవి వ్యక్తిత్వాన్ని వ్యక్తపరిచే ఒక మార్గం. ప్రతి మహిళ తన ఇష్టానుసారం జీవించే హక్కు కలిగి ఉంటుంది. ఎవరినీ సంతోషపెట్టడానికి ఆమె జీవించాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు. అంతేకాదు, ఐశ్వర్య చాలా అందంగా కనిపిస్తోంది. ఆమెను విమర్శించే వారు ముందు తమ సత్తా ఏంటో చూపించాలి. పెద్ద వయసు ఉన్న మహిళలు కూడా రెడ్ కార్పెట్‌పై ధైర్యంగా కనిపించడం సహజం. దానికి అలవాటు పడాల్సిన సమయం వచ్చింది" అంటూ కంగనా ట్రోల్స్‌కు ఘాటైన కౌంటర్ ఇచ్చారు.



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య రాయ్ ఈసారి వరుసగా పలు విభిన్న లుక్స్‌తో ఆకట్టుకున్నారు. మొదట రాయల్ బ్లూ గౌన్‌లో మెరిసిన ఆమె, తర్వాత పౌడర్ పింక్ గౌన్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం వైట్ ప్యాంట్‌సూట్‌తో సొగసైన స్టైల్‌ను ప్రదర్శించారు. ఈ ఫ్యాషన్ ప్రయోగాలు అభిమానుల నుంచి ప్రశంసలు అందుకుంటుండగా, కంగనా మద్దతుతో ఈ అంశం ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత చర్చనీయాంశంగా మారింది.

# అధికారిక ప్రకటనే ఆలస్యం




తమిళ అగ్రనటుడు, ఇళయ దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే, ఆయన తాజా సినిమా 'జన నాయగన్' విడుదలకు అన్ని ఆటంకాలు తొలిగిపోయినట్టయింది. ఇక ఆ సినిమా విడుదల కోసం విజయ్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తున్నది.జూన్ 22న విజయ్ పుట్టినరోజు. కాబట్టి, జూన్ 19న సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ నిశ్చయించారట. ఇప్పటికే కొన్ని ఆన్‌లైన్ బుకింగ్ యాప్స్‌లో డేట్ వచ్చేసింది. ప్రస్తుతం అధికారిక ప్రకటన కోసం అంతా ఎదురుచూస్తున్నారు.

తెలుగులో బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రానికి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందినట్టు వినికిడి. మమితా బైజు కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. హెచ్ వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ పానిండియా చిత్రం తెరకెక్కింది.

# యాక్షన్ మోడ్‌లోకి అక్షయ్


గత కొన్నేళ్లుగా వినోదప్రధానమైన చిత్రాలు, భావోద్వేగ కథలతో ఆడియన్స్‌ని అలరిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్ త్వరలో యాక్షన్ మోడ్‌లోకి రానున్నారు. పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో ఆయన నటించి చాలా ఏళ్లయింది. ఆ లోటును భర్తీ చేస్తూ అక్షయ్ చేస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'సముక్'. కనిష్క్ వర్మ దర్శకుడు. విపుల్ అమృత్‌లాల్ షా నిర్మాత.

భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనున్న ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ 'అక్షయ్ పూర్తిస్థాయి యాక్షన్ మోడ్‌లోకి తిరిగి వస్తున్నారు. ఇది ఓ ఏలియన్ సర్వైవల్ థ్రిల్లర్. హారర్ అంశాలతోపాటు, మిలిటరీ రియలిజం కూడా ఇందులో ఉంటాయి. అంతర్జాతీయ సాంకేతిక బృందం ఈ సినిమాకోసం పనిచేయబోతున్నది. 'సముక్' భారతీయ సినీ చరిత్రలో ఇంతకు ముందు రాని ప్రయత్నం' అని తెలిపారు.



# టాక్సిక్‌లో లేడీ విలన్స్?

సినిమా కలర్‌ఫుల్‌గా ఉండాలంటే అందమైన హీరోయిన్ల అవసరం ఎంతైనా ఉంది. హీరోయిన్ అంటే సినిమాకు ఓ



ఆభరణం. కథకు అందాన్ని తేవడంతోపాటు కథను నడిపించడంలోనూ హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తుంటారు. అయితే.. అదే బాధ్యతను పానిండియా సినిమా 'టాక్సిక్' విషయంలో మరో విధంగా నిర్వర్తిస్తున్నారు అగ్ర కథానాయికలు నయనతార, కియారా అద్వానీ. ఈ సినిమాలో వారిద్దరూ బ్యాడ్యాస్ ఉమెన్‌గా కనిపించబోతున్నారు.

పూర్తి నెగెటివ్ షేడ్స్‌తో వీరి పాత్రలు సాగుతాయట. తెరపై వీరి పాత్రలు ఆడియన్స్‌కి కొత్త అనుభూతిని ఇస్తాయట. ఈ విషయాన్ని స్వయంగా చిత్ర కథానాయకుడు యష్ తెలిపారు. 'ఈ తరహా పాత్రల్లో వారిద్దరినీ ఆడియన్స్ ఊహించి ఉండరు. నయన్, కియారా నటన ఈ సినిమాలో నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. వారిద్దరి కదలికలే కొత్తగా ఉంటాయి' అని తెలిపారు యష్. ఆయన హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హ్యూమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రం ఈ ఏడాది ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది.